E -702/A

Booklet Code **A**

# SUMMATIVE ASSESSMENT - I (2017 – 2018)
## OBJECTIVE MODEL
## SOCIAL STUDIES
**(Telugu Medium)**

**Class : VIII ]** **(Max. Marks : 80)** **[ Time : 2.45 Hrs.**

సూచనలు :

1. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌గా ఇవ్వబడుతుంది.
2. అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛికముగా ఉంటాయి.
3. అన్ని ప్రశ్నలకు జవాబులు OMR పత్రంనందు (బ్లూ / బ్లాక్) పెన్‌తో గుర్తించాలి.
4. ప్రశ్నకు సరైన సమాధానాన్ని గుర్తించిన తర్వాత OMR నందు ప్రశ్న సంఖ్య ఎదురుగా ఉన్న సరైన వృత్తాన్ని పెన్నుతో పూర్తిగా నింపాలి.
   1వ ప్రశ్నకు జవాబు 3 అయితే ఇలా పూర్తిగా నింపాలి ① ② ● ④
5. వృత్తంలో ✓, ✕ ఇటువంటి గుర్తులతో నింపినచో జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.
6. ఒకే ప్రశ్నకు ఒకటి కంటె ఎక్కువ జవాబు నింపినా దిద్దినా OMR పత్రం మూల్యాంకనం చేయబడదు.
7. నిర్ణీత కాలవ్యవధిలో జవాబులు పూర్తి చేసి OMR పత్రం ఇన్విజిలేటర్‌నకు ఇవ్వాలి.

---

**1.** ఈ క్రింది ఏ రాష్ట్రంలో మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే సూర్యకిరణాల సాంద్రత ఎక్కువగా ఉంటుంది ?

1) రాజస్థాన్ 2) ఆంధ్రప్రదేశ్
3) పంజాబ్ 4) అస్సాం

**2.** భూమధ్య రేఖకు మొత్తం దక్షిణాన ఉన్న ఖండం

1) ఆసియా 2) ఆస్ట్రేలియా
3) ఉత్తర అమెరికా 4) యూరప్

**3.** సూర్యుడు తూర్పువైపునే ఉదయించడానికి కారణం

1) భూమి పడమర నుండి తూర్పు వైపుకు తన అక్షంపై భ్రమణం చెందడం
2) భూమి తూర్పు నుండి పడమరకు తన అక్షంపై భ్రమణం చెందడం
3) భూమి సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలో సూర్యుని చుట్టు పరిభ్రమణం చెందడం
4) చంద్రుడు భూమి చుట్టూ నిర్దిష్ట కక్ష్యలో పరిభ్రమణం చెందడం

**4.** కర్కటరేఖ నుంచి, మకరరేఖ వరకు ఉన్న ప్రాంతాన్ని ఏ పేరుతో పిలుస్తారు ?

1) శీతల మండలం
2) కవోష్ణ సమశీతోష్ణ మండలం
3) శీతల సమశీతోష్ణ మండలం
4) ఉష్ణ మండలం

5. ఈ క్రింది వానిలో ఎస్కిమోలు చేయని కార్యకలాపము :
   1) హస్తకళలు
   2) చక్కటి ఇళ్ళు నిర్మించటం
   3) వేట, చేపలు పట్టడం
   4) వ్యవసాయం

6. ఈ క్రింది ఏ అక్షాంశంపై సూర్య కిరణాలు ఎక్కువ వాలుగా పడతాయి ?
   1) $0^{o}$ 2) $45^{o}$
   3) $66\frac{1}{2}^{o}$ 4) $90^{o}$

7. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పెరగడం వలన ప్రభుత్వాలకు ప్రజా ఆరోగ్య సేవలపై పెట్టే ఖర్చు
   1) తగ్గుతుంది
   2) పెరుగుతుంది
   3) మార్పు ఉండదు
   4) పరిశుభ్రతకు ప్రజా ఆరోగ్య సేవలపై పెట్టే ఖర్చుకు సంబంధం లేదు

8. మన రాష్ట్రంలో ఎంత మందికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి.) అందుబాటులో ఉంది.
   1) 20,000
   2) 25,000
   3) 30,000
   4) 35,000

9. ప్రజా సదుపాయాల కల్పన ప్రధానంగా వీరి బాధ్యత
   1) ప్రభుత్వం
   2) ప్రజలు
   3) రాజకీయ నాయకులు
   4) స్వచ్ఛంద సంస్థలు

10. ఈ క్రింది జాతీయ నాయకులలో అతివాదిని గుర్తించుము ?
   1) W.C. బెనర్జీ
   2) బాల గంగాధర్ తిలక్
   3) దాదాబాయ్ నౌరోజీ
   4) సుబ్రమణ్య అయ్యర్

11. "ఛలో ఢిల్లీ" (ఢిల్లీకి పదండి) అనే నినాదాన్ని ఇచ్చినది
   1) మహాత్మా గాంధీ
   2) సుభాష్ చంద్రబోస్
   3) జవహార్ లాల్ నెహ్రూ
   4) బాబూ రాజేంద్రప్రసాద్

**12.** ఈ క్రింది సంఘటనలను కాల క్రమములో అమర్చండి.

ఎ) భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించడం

బి) భారత రాజ్యాంగం అమలులోకి రావడం

సి) భారతదేశం స్వాతంత్ర్యం పొందటం

1) ఎ, బి, సి
2) బి, ఎ, సి
3) సి, ఎ, బి
4) బి, సి, ఎ

**13.** మనదేశంలో ఓటుహక్కు పొందాలంటే ఒక పౌరునికి ఉండాల్సిన కనీస వయస్సు

1) 18 సం.లు అంత కంటే ఎక్కువ
2) 21 సం.లు అంత కంటే ఎక్కువ
3) 20 సం.లు అంత కంటే ఎక్కువ
4) 25 సం.లు అంత కంటే ఎక్కువ

**14.** 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' యొక్క ప్రధానమైన డిమాండు

1) ఋణాల రద్దు
2) దున్నేవానికి భూమి
3) స్వయం సహాయక బృందాల ఏర్పాటు
4) నీటి పారుదల సౌకర్యాల కల్పన

**15.** సముద్ర మట్టం నుండి ఎత్తుకు వెళుతున్న కొద్ది ఉష్ణోగ్రతలో క్రింది కనబరిచిన ఏ మార్పు సంభవిస్తుంది ?

1) ఉష్ణోగ్రత తగ్గిపోతుంది
2) ఉష్ణోగ్రత పెరుగుతుంది
3) ఉష్ణోగ్రత ఏలాంటి మార్పు ఉండదు
4) ఎత్తుకు మరియు ఉష్ణోగ్రతకు ఎలాంటి సంబంధం లేదు

**16.** ఈ క్రింది వాక్యాలలో సరైన వాక్యం ఏది ?

1) ఒక ప్రదేశం సముద్రానికి దగ్గరగా ఉంటే, భూమధ్యరేఖ నుంచి ఎంతదూరంలో ఉంది అన్న దానితో సంబంధం లేకుండా ఎప్పుడు చల్లగా ఉంటుంది.
2) భూమి నుంచి పైకి వెళుతున్న కొద్దీ సూర్యుడుకి దగ్గరగా వెళతారు కాబట్టి బాగా వేడిగా ఉంటుంది.
3) సూర్యుడు ముందుగా గాలిని వేడిచేసి, తరువాత భూమిని వేడి చేస్తాడు.
4) భూగోళం వేడెక్కడానికి బొగ్గుపులుసు వాయువుతో సంబంధం ఉంది.

**17.** 1793లో భారతదేశంలో శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టిన వారు

1) కారన్‌వాలీస్
2) విలియం బెంటింక్
3) వారన్ హేస్టింగ్స్
4) డల్హౌసీ

18. ఈ క్రింది ఏ ప్రక్రియలో జరిగే తేమ నష్టాన్ని నివారించడానికి చెట్లు ఆకులు రాలుస్తాయి ?
   1) భాష్పీభవనం
   2) అవపాతం
   3) ద్రవీభవనం
   4) భాష్పోత్సేకం

19. ఈ క్రింది కేసులను పరిశీలించండి.
   ఎ) భూమి తగాదా
   బి) ఆస్తి తగాదా
   సి) ప్రజల మధ్య ఉన్న సంబంధాలకు సంభందించిన
   పైన ఇచ్చిన కేసులలో సివిల్ కేసులను గుర్తించండి.
   1) ఎ, బి మాత్రమే
   2) ఎ, సి మాత్రమే
   3) ఎ, బి, సి
   4) బి, సి మాత్రమే

20. భూమిపై రాత్రి, పగలు ఏర్పడటానికి కారణం
   1) భూ పరిభ్రమణం
   2) భూభ్రమణం
   3) చంద్రుడు భూమి చుట్టూ తిరగడం
   4) భూమి తన అక్షంపై $23\frac{1}{2}^{o}$ వాలి ఉండటం

21. ఇక్కడ రాజ్యాంగంలోని కొన్ని మార్గదర్శక విలువలు, వాటి అర్థాలు ఉన్నాయి. వాటిని జతపరచండి.

| | |
|---|---|
| ఎ) సర్వసత్తాక | i) ప్రభుత్వం ఏ ఒక్క మతానికీ ప్రాధాన్యత ఇవ్వదు |
| బి) గణతంత్ర | ii) నిర్ణయాలు తీసుకునే అంతిమ అధికారం ప్రజలకు ఉంటుంది |
| సి) సౌభ్రతృత్యం | iii) దేశాధినేతగా ఎన్నికైన వ్యక్తి |
| డి) లౌకిక | iv) ప్రజలు అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళ మాదిరిగా ఉంటుంది. |

   1) ఎ - ii; బి - iii; సి - iv; డి - i
   2) ఎ - iii; బి - iv; సి - i; డి - ii
   3) ఎ - iv; బి - ii; సి - iii; డి - i
   4) ఎ - i; బి - ii; సి - iv; డి - iii

22. ఒక ప్రదేశం యొక్క ఉష్ణోగ్రతను ఈ క్రింది కనబరిచిన ఏ అంశం ప్రభావితం చేయదు ?
   1) సముద్ర మట్టం నుండి ఆ ప్రదేశం యొక్క ఎత్తు
   2) ఆ ప్రదేశంపై వెలుతున్న అక్షాంశం
   3) సముద్రం నుండి ఆ ప్రదేశం యొక్క దూరం
   4) ఆ ప్రదేశంపై వెలుతున్న రేఖాంశం

23. బ్రిటిష్ వారు నాలుగు జిల్లాలను నిజాం నుండి పొందారు. వీటిని సీడెడ్ జిల్లాలు అంటారు. వాటిలో మూడు కర్నూలు, కడప, అనంతపురం ఐతే నాల్గవది :

1) బళ్ళారి
2) నెల్లూరు
3) మైసూర్
4) చిత్తూరు

24. ఈ క్రింది వానిని జతపరుచుము.

| | |
|---|---|
| ఎ) మార్చి 21 | i) కర్కటరేఖపై సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడతాయి |
| బి) జూన్ 21 | ii) మకరరేఖపై సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడతాయి |
| సి) డిసెంబర్ 22 | iii) భూమధ్యరేఖపై సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడతాయి |

1) ఎ - i; బి - ii; సి - iii
2) ఎ - iii; బి - i; సి - ii
3) ఎ - ii; బి - iii; సి - i
4) ఎ - iii; బి - ii; సి - i

25. ఈ క్రింది వాటిని జతపరుచుము.

| | |
|---|---|
| ఎ) సతతహరిత అడవులు | i) టేకు |
| బి) ముళ్ళ అడవులు | ii) తుమ్మ |
| సి) ఆకురాల్చే అడవులు | iii) దేవదారు |

1) ఎ - iii; బి - ii; సి - i
2) ఎ - iii; బి - i; సి - ii
3) ఎ - ii; బి - iii; సి - i
4) ఎ - i; బి - iii; సి - ii

26. ఈ క్రింది వాటిని పరిశీలించండి.

ఎ) విదేశీ వస్త్ర బహిష్కరణ
బి) విదేశీ వస్తువుల దహనం
సి) విదేశీ వస్తువులు అమ్మే దుకాణాల ముందు పికెటింగ్

ఏ పద్ధతులు స్వదేశీ ఉద్యమ సమయంలో ఉద్యమ కారులు అనుసరించారు ?

1) ఎ, బి మాత్రమే
2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి, సి
4) బి, సి మాత్రమే

27. ఈ క్రింది వాటిని పరిశీలించండి.

ఎ) గణతంత్ర
బి) లౌకిక
సి) సర్వత్తాక
డి) రాచరికం

పైన తెలిపిన ఏ మార్గదర్శక విలువలు వాటి అర్థాలు భారత రాజ్యాంగంలో ఉన్నాయి ?

1) ఎ, బి, సి మాత్రమే
2) ఎ, బి, సి, డి
3) బి, సి మాత్రమే
4) బి, సి, డి మాత్రమే

**28.** ఈ క్రింది వాటిని పరిశీలించండి.

ఎ) ధవళేశ్వరం ఆనకట్ట    బి) కర్నూలు - కడప కాలువ    సి) ప్రకాశం బ్యారేజి

పైన తెలిపిన సాగునీటి పథకాలలో బ్రిటిషు వారిపాలనాకాలంలో నిర్మించినవి ఏవి ?

1) ఎ, బి మాత్రమే
2) ఎ, సి మాత్రమే
3) బి, సి మాత్రమే
4) ఎ, బి, సి

**29.** సరైన వాక్యాన్ని గుర్తించండి.

ఎ) సంవత్సరంలో ఒకసారి మాత్రమే ప్రపంచమంతా రాత్రి పగలు సమానంగా ఉంటాయి.

బి) ధ్రువ ప్రాంతాల్లో వేసవిలో వరుసగా మూడు నెలలు సూర్యుడు కనిపిస్తాడు.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ మరియు బి
4) ఏదీ కాదు

**30.** సరైన వాక్యాన్ని గుర్తించండి

ఎ) భూమి సూర్యుని చుట్టు ఒకసారి తిరిగి రావడానికి 365 రోజుల 6 గంటల సమయం పడుతుంది.

బి) భూమి తన చుట్టు తానూ ఒకసారి తిరగడానికి 24 గంటల సమయం పడుతుంది.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ మరియు బి
4) ఏదీ కాదు

**31.** సరైన వాక్యాన్ని గుర్తించండి.

ఎ) భారత రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

బి) భారత రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షుడు జవహర్ లాల్ నెహ్రూ

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ మరియు బి
4) ఏదీ కాదు

**32.** సరైన వాక్యాన్ని గుర్తించండి.

1) ప్రభుత్వం, ప్రజల మధ్య సంబంధాన్ని రాజ్యాంగం నిర్ణయిస్తుంది
2) ప్రజాస్వామిక ప్రభుత్వాలకు సాధారణంగా ఒక రాజ్యాంగం ఉంటుంది
3) భారతదేశం వంటి వైవిధ్యతతో కూడుకున్న దేశానికి రాజ్యాంగం తయారుచేయడం తేలికకాదు
4) అన్నీ సరైనవి

33. "ఖనిజాలు ఏ ఒక్క వ్యక్తికో చెందవు. ఇవి దేశ ప్రజలందరికీ చెందుతాయి".
    1) అవును. ఈ వ్యాఖ్యతో నేను ఏకీభవిస్తాను.
    2) లేదు. ఈ వ్యాఖ్యతో నేను ఏకీభవించను.
    3) ఖనిజ సంపద ధనికులైన కాంట్రాక్టర్లకు చెందుతుంది.
    4) అసలు ఖనిజాలను భూమి నుండి తవ్వి తీయకూడదు.

34. "అధికంగా గనుల తవ్వకం ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్ తరాలకు ఖనిజాలు ఉండవు."
    1) లేదు. ఖనిజాలకు ఎప్పటికీ కొరత ఏర్పడదు.
    2) అవును. ఖనిజాలను పునరుత్పత్తి చేయలేము.
    3) ఖనిజాలు అనేక తరాల వరకూ సరిపోతాయి.
    4) అభివృద్ధికే మనం ప్రాధాన్యత ఇవ్వాలి. ఖనిజవనరులకు ఇవ్వనవసరం లేదు.

35. "స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందటం సభ్యులకు ఉపయోగకరం."
    1) కాదు. ఎక్కువ వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.
    2) అవును. తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చు.
    3) కాదు. రుణం కోసం ఆస్తిని హామీ చూపాలి.
    4) అవసరాలలో ఉన్న వారికి అవి ఏమంత సహాయకారులుగా లేవు.

36. "వ్యవసాయ రంగంలో యంత్రాలను విస్తృతంగా వాడటం వల్ల కూలీలకు పని లేకుండా పోతుంది."
    1) అవును. ఇది వాస్తవం.
    2) కాదు. ఇది అవాస్తవం.
    3) అవును. కానీ యంత్రాల వినియోగం వల్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి.
    4) కాదు. ఇది కేవలం భ్రమ మాత్రమే.

37. "భారతదేశంలో ప్రైవేటు వైద్య సేవలు విస్తరిస్తుండగా, ప్రజా వైద్య సేవలు విస్తరించడం లేదు."
    1) కాదు. ఇది అవాస్తవం.
    2) అవును. ఇది వాస్తవం. 104, 108 ద్వారా ప్రజల వద్దకు వైద్య సేవలను ప్రభుత్వం తీసుకువెళుతుంది.
    3) ప్రభుత్వం కల్పించే వైద్య సదుపాయాలు ప్రజలకు అవసరం లేదు.
    4) ప్రైవేటు వైద్యసేవలు ప్రజలకు ఉచితంగా అందుతున్నాయి.

38. కారన్ వాలీస్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం ప్రవేశ పెట్టిన శాశ్వత శిస్తు నిర్ణయ ఒప్పందాన్ని నీవు ఎలా అర్థం చేసుకున్నావు ?
    1) ఇది రైతాంగానికి మేలు చేసింది.
    2) జమిందార్లు వేలంలో అంగీకరించిన శిస్తునే వసూలు చేసారు.
    3) ఇది రైతాంగాన్ని కౌలుదార్లుగా మార్చింది.
    4) జమిందారులు భూమిని అభివృద్ధి పరిచారు.

39. ఆంధ్రప్రదేశ్ డెల్టా ప్రాంతాల ప్రజలు సర్ ఆర్థర్ కాటన్‌ను గొప్ప ప్రేమ, గౌరవాలతో గుర్తుపెట్టుకుంటారు.
    1) అవును, ఆయన నిర్మించిన ఆనకట్టలు ఆ ప్రాంతానికి సంపద తెచ్చిపెట్టాయి.
    2) లేదు అతని ఉద్యోగ ధర్మం మాత్రమే. అతనికి ప్రత్యేక మర్యాద చూపవలసిన పనిలేదు.
    3) అతను ఆంగ్లేయుడు, అతని ప్రశంసించకూడదు.
    4) అతను అంత ప్రత్యేకమైన వ్యక్తి కాదు.

40. "భారతదేశం అంటే ఇక్కడ నివసిస్తున్న హిందువులు, ముస్లింలు, ఇతర మతాల వాళ్ళందరిదీ" అని గాంధీ అనేవారు.

ఎ) ఇది అవాస్తవం. ఈ దేశం అధిక సంఖ్యాకులైన హిందువులది మాత్రమే
బి) ఇది వాస్తవం. ఈ దేశం ఈ దేశ పౌరులందరిదీ
సి) ఇది అవాస్తవం. మైనారిటీ వర్గాలవారికే ఈ దేశంలో పాలనాధికారం ఉండాలి
డి) ఇది వాస్తవం. అన్ని వర్గాలవారూ కలిసిమెలసి జీవించాలి.

1) ఎ, బి
2) ఎ, సి
3) బి, సి
4) బి, డి

(41-42) ఈ క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు గుర్తించండి.

| రాష్ట్రము | జన సాంద్రత |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 308 |
| అసోం | 397 |
| అరుణాచల్‌ప్రదేశ్ | 17 |
| కేరళ | 859 |
| బీహార్ | 1102 |

41. అధిక జనసాంద్రత కలిగిన ఉత్తర భారతదేశ రాష్ట్రము

1) అసోం
2) బీహార్
3) ఆంధ్రప్రదేశ్
4) కేరళ

42. మూడువందలకు పైగా జనసాంద్రత గల ఈశాన్య భారతదేశ రాష్ట్రం

1) ఆంధ్రప్రదేశ్
2) అరుణాచల్ ప్రదేశ్
3) అసోం
4) కేరళ

43. ఈ క్రింది ఇచ్చిన ఉష్ణోగ్రతలను ఎక్కువ నుండి తక్కువకు అమర్చండి.

4, – 3, 0, 5, – 1

1) – 3, –1, 0, 4, 5
2) –1, –3, 5, 4, 0
3) 5, 4, 0, –1, –3
4) 0, 4, 5, –3, –1

44. 'A' వద్ద ఉష్ణోగ్రత $35^{0}C$ మరియు 'B' వద్ద ఉష్ణోగ్రత $-2^{0}C$ ఆ రెండు ప్రదేశాల ఉష్ణోగ్రతల మధ్యతేడా :

1) $33^{0}C$
2) $39^{0}C$
3) $37^{0}C$
4) $35^{0}C$

**(45-46)** ఈ క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు గుర్తించుము.

నవంబరు మొదటి వారం 2017లో తిరుపతి ఉష్ణోగ్రతల వివరాలు

| వ.సం. | దినము | గరిష్ఠ ఉష్ణోగ్రత $^{o}C$ | కనిష్ట ఉష్ణోగ్రత $^{o}C$ |
|---|---|---|---|
| 1. | ఆదివారం | 37 | 21 |
| 2. | సోమవారం | 36 | 20 |
| 3. | మంగళవారం | 35 | 20 |
| 4. | బుధవారం | 33 | 20 |
| 5. | గురువారం | 35 | 21 |
| 6. | శుక్రవారం | 34 | 19 |
| 7. | శనివారం | 35 | 20 |

**45.** వారములో ఏ రోజున తిరుపతి చల్లగా ఉంది ?

1) మంగళవారం
2) బుధవారం
3) ఆదివారం
4) శుక్రవారం

**46.** తిరుపతి ప్రజలు వేడిగా ఉంది అని భావించే రోజు ఏది ?

1) మంగళవారం
2) బుధవారం
3) ఆదివారం
4) శుక్రవారం

సూచన :- ఈ క్రింది సమాచారాన్ని వినియోగించుకుని దిగువ ప్రశ్నకు సమాధానమును ఎన్నుకొనుము.

అటవీ రకాలు

| సతతహరిత అరణ్యాలు | ఆకురాల్చు అడవులు | ముళ్ళజాతి అడవులు | సముద్రతీరపు చిత్తడి అడవులు |
|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ |
| ఎల్లప్పుడూ పచ్చగా ఉంటాయి | వేసవిలో ఆకులను రాలుస్తాయి | ముళ్ల చెట్లు పెరుగుతాయి | ఉప్పునీటికి, సముద్ర అలల ప్రవాహానికి అనుగుణంగా చెట్లు పెరుగుతాయి |
| ↓ | ↓ | ↓ | ↓ |
| కదంబం, వెదురు చెట్లు | వేగి, అగిస, మద్ది | ? | ఉప్పు పొన్న, బొడ్డు పొన్న |

**47.** ముళ్ల జాతి అడవులలో పెరిగే చెట్లకు ఉదాహరణలను గుర్తించుము.

1) వేప, దిరిసన
2) బందరు, జిట్టేగి
3) బలుసు, రేగు
4) ఉరడ, కదిలి

(48-49) ప్రస్తుతం ఎస్కిమో జనాభా అంత ఎక్కువగా లేదు కాని అది అభివృద్ధి చెందుతూ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎస్కిమో జనాభాను క్రింది పట్టికలో చూపడం జరిగింది. ఈ పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

| ప్రదేశం | జనాభా |
|---|---|
| సైబీరియా | 2000 |
| అలస్కా | 30000 |
| కెనడా | 22500 |
| గ్రీన్ ల్యాండ్ | 43000 |

48. ఏ ఉత్తర అమెరికా ప్రాంతం అధికంగా ఎస్కిమో జనాభాను కలిగి ఉంది ?

1) సైబీరియా
2) అలస్కా
3) కెనడా
4) గ్రీన్ లాండ్

49. ఎస్కిమోలు నివసించే రష్యా ప్రాంతం

1) సైబీరియా
2) అలస్కా
3) కెనడా
4) గ్రీన్ లాండ్

(50-52)

| వ.నం. | పట్టణం/ప్రాంతం | సూర్యోదయం | సూర్యాస్తమ సమయం |
|---|---|---|---|
| 1. | హైదరాబాద్ | 6.49 | 5.58 |
| 2. | ఆగ్రా | 7.09 | 5.42 |
| 3. | మధురై | 6.37 | 6.12 |
| 4. | నాగపూర్ | 6.53 | 5.48 |
| 5. | విశాఖపట్నం | 6.29 | 5.38 |
| 6. | కోహిమా | 6.02 | 4.40 |

పై పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

50. సూర్యాస్తమయం చివరగా అయ్యే పట్టణం

1) మధురై
2) నాగపూర్
3) కోహిమా
4) ఆగ్రా

51. ఈ క్రింద ఇవ్వబడిన పట్టణాలను భూమధ్యరేఖ నుండి ఉత్తరానికి గుర్తించండి.
నాగపూర్, మధురై, ఆగ్రా, హైదరాబాద్

1) మధురై, ఆగ్రా, హైదరాబాద్, నాగపూర్
2) మధురై, నాగపూర్, ఆగ్రా, హైదరాబాద్
3) మధురై, హైదరాబాద్, నాగపూర్, ఆగ్రా
4) ఆగ్రా, హైదరాబాద్, నాగపూర్, మధురై

52. ఎక్కువ పగటి గల పట్టణం

1) కోహిమా
2) మధురై
3) హైదరాబాద్
4) విశాఖపట్నం

53. సరైన వాక్యాన్ని గుర్తించండి.

ఎ) గిరిజనులకు అడవులపై ఎటువంటి హక్కులు ఇవ్వకుండా వాళ్ళ అభివృద్ధి గురించి ఆలోచించలేము.

బి) గిరిజనుల క్రియాత్మ భాగస్వామ్యం లేకుండా అడవులను సంరక్షించలేము.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ మరియు బి
4) ఎ కాదు మరియ బి కాదు

54. ఒక విద్యార్థిని తన పుట్టినరోజు కానుకగా తాతయ్య నుండి 10,000 రూపాలయలు పొందినది. కానీ దానిని అప్పుడే ఖర్చు చేయడం ఆమెకు ఇష్టం లేదు. రెండు సంవత్సరాల కాలానికి బ్యాంకులో డిపాజిట్ అనుకుంది. క్రింది డిపాజిట్‌లలో ఆమెకు ఏది లాభదాయకం ?

1) సేవింగ్ డిపాజిట్
2) రికరింగ్ డిపాజిట్
3) కాషన్ డిపాజిట్
4) ఫిక్స్‌డ్ డిపాజిట్

55. ఎస్కిమోల ఆహారంలో అరుదుగా ఉండేది.

1) మాంసము
2) కొవ్వు
3) చేపలు
4) కూరగాయలు

56. ఇగ్లూ అను ఎస్కిమో పదం దీనికి సంబంధించినది.

1) గుండ్రని ఇండ్లకు మాత్రమే
2) మంచు ఇండ్లకు మాత్రమే
3) రాతి ఇండ్లకు మాత్రమే
4) ఏ రకమైన ఇండ్లకైనా

57. నేడు ఎస్కిమోలు కొత్త రోగాలతో బాధపడుతున్నారు. అందుకు గల ఖచ్చితమైన కారణాన్ని గుర్తించుము.


1) చలి వాతావరణం
2) బయటివారి వల్ల
3) వండని ఆహారం తీసుకోవడం
4) తక్కువ ఉష్ణోగ్రతలు

58. ప్రస్తుతం మొబైల్ కాల్ రేట్లు తగ్గడానికి సరియైన కారణం
    1) మొబైల్ సేవల కంపెనీల మధ్య పోటీ ఎక్కువ కావడం
    2) ప్రభుత్వం కంపెనీలపైన అదుపు పెట్టడం
    3) మొబైల్ వినియోగదారులు ఎక్కువ కావడం
    4) ప్రతి ఒక్కరికి మొబైల్ సేవలు అందుబాటులోకి రావడం

59. తక్కువ వర్షపాత ప్రాంతాలలో గల అడవులు
    1) సతత హరిత అడవులు
    2) ఆకురాల్చే అడవులు
    3) ముళ్ళ అడవులు
    4) చిత్తడి అడవులు

60. ఈ క్రింది ఇవ్వబడిన చారిత్రక సంఘటనలను అవి జరిగిన క్రమములో గుర్తించండి.
    ఎ) వందేమాతరం ఉద్యమం
    బి) రష్యా విప్లవం
    సి) భారతజాతీయ కాంగ్రెస్ స్థాపన
    1) ఎ, బి, సి
    2) బి, సి, ఎ
    3) సి, ఎ, బి
    4) ఎ, సి, బి

61. ప్రక్క చిత్రములో చూపబడిన రేఖలు





    1) రేఖాంశాలు
    2) అక్షాంశాలు
    3) కాంటూరు రేఖలు
    4) సమ లవణీయతా రేఖలు

62. పటాలలో వాడే ఈ సంప్రదాయ సంకేతం దేనిని సూచిస్తుంది.



    1) దీప స్తంభం            2) చర్చి
    3) ఈద్గా                 4) సమాధులు

63. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ప్రాంతములో ఉన్న నేలలు




1) ఎర్రనేలలు
2) నల్లరేగడి నేలలు
3) తీర ప్రాంత ఇసుక మృత్తికలు
4) కొండ ప్రాంత రాతి మృత్తికలు

64. ఈ క్రింది వానిని జతపరుచుము.

| | |
|---|---|
| i) ముదురు ఆకుపచ్చ | a) పర్వతాలు |
| ii) ముదురు నీలం | b) సముద్రాలు, మహా సముద్రాలు |
| iii) ముదురు ఊదా | c) పంటలు సాగవుతున్న ప్రాంతం |
| iv) పసుపు పచ్చరంగు | d) అడవి |


1) i - c, ii - b, iii - a, iv - d
2) i - d, ii - b, iii - a, iv - c
3) i - a, ii - b, iii - c, iv - d
4) i - b, ii - a, iii - d, iv - c

65. ప్రపంచ పటములో టండ్రా ప్రాంతం ఏవైపున కలదు ?



1) తూర్పు వైపున
2) పశ్చిమం వైపున
3) ఉత్తరం వైపున
4) దక్షిణం వైపున

**(66-67)** ఈ క్రింది పటమును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.



**66.** ఎక్కువ ఖనిజ వనరులు గల జిల్లాలు ఏవి ?

1) శ్రీకాకుళం, విజయనగరం
2) విశాఖపట్నం, తూర్పుగోదావరి
3) ప్రకాశం, కడప
4) అనంతపురం, కర్నూలు

**67.** ఖనిజ వనరులు లేని జిల్లాలు

1) శ్రీకాకుళం, విజయనగరం
2) విశాఖపట్నం, తూర్పుగోదావరి
3) ప్రకాశం, కడప
4) అనంతపురం, కర్నూలు

**68.** ప్రక్క మ్యాప్ నందు గుర్తించబడిన నగరాలేవి ?




1) ఢిల్లీ, చెన్నై
2) ముంబాయి, కోల్‌కత్తా
3) ఢిల్లీ, ముంబాయి
4) చెన్నై, కోల్‌కత్తా

**69.** ప్రక్క పటము నందు గుర్తించబడిన ప్రదేశముతో సంబంధం గల సంఘటన



1) దండియాత్ర
2) జలియన్ వాలాబాఘ్
3) చీరాల ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

(70-72) ఈ క్రింది పటమును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.



70. తక్కువ వర్షపాతమును పొందే జిల్లాలు ఏవి ?
   1) శ్రీకాకుళం
   2) తూర్పుగోదావరి
   3) ప్రకాశం
   4) అనంతపురం

71. ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు సరిహద్దుగా గలది ?
   1) ఒడిసా
   2) తెలంగాణా
   3) అరేబియా సముద్రం
   4) బంగాళాఖాతం

72. కృష్ణానది ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాల గుండా ప్రవహిస్తోంది ?
   1) కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా
   2) పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, కర్నూలు
   3) అనంతపురం, కర్నూలు, ప్రకాశం, గుంటూరు
   4) నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా

73. పటాల తయారీదారుల పితామహుడు
   1) వాస్కోడిగామా
   2) మాజిలాన్
   3) టాలమి
   4) గెరార్డస్ మేర్కేటర్

74. ఏ ప్రాంతం సౌకర్యవంతమైన నివాసప్రాంతం
   1) సమశీతోష్ణ మండలం
   2) ఉష్ణ మండలం
   3) ధ్రువ మండలం
   4) టైగా మండలం

75. ఈ క్రింది వాక్యములలో సరైనవి ఏవి ?
ఎ) గనుల త్రవ్వకం భూ ఉపరితలాన్ని పాడు చేస్తాయి.
బి) గనుల త్రవ్వకం దగ్గరలోని సమీపంలో నీటి వనరులను కాలుష్యభరితం చేస్తున్నాయి.
1) ఎ సరైనది
2) బి సరైనది
3) ఎ మరియు బి సరైనవే
4) ఎ మరియు బి సరైనవి కాదు

76. క్రింది వాటిలో ఎక్కడ సాంకేతికత ఉపయోగించని కార్యకలాపం
1) పాటపాడేటప్పుడు
2) ఇడ్లి వండేటప్పుడు
3) రంగస్థలం పై నాటకం జరిగేటప్పుడు
4) పూలదండ తయారు చేసేటప్పుడు

77. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఆరోగ్య బీమా పథకం
1) ఆరోగ్య శ్రీ
2) ఆరోగ్య మిత్ర
3) జీవన మిత్ర
4) అన్నీ సరైనవి

78. మధు నగదురహిత లావాదేవి చేయాలనుకొంది. క్రింది వాటిలో ఆమెకు ఉపయోగపడనిది
1) మొబైల్ బ్యాంకింగ్
2) నెట్ బ్యాంకింగ్
3) డెబిట్ కార్డ్
4) రెండువేల రూపాయల నోటు

79. సత్యాగ్రహం మరియు సహాయ నిరాకరణకు చెందిన ముఖ్య లక్షణం
1) ఆయుధాలతో ప్రజల తిరుగుబాటు చేయడం
2) సకాలంలో పన్నులు చెల్లించడం
3) ప్రజలు ప్రభుత్వ చట్టాల పట్ల సహాయ నిరాకరణ పాటించడం
4) ప్రజలు విదేశీ వస్త్రాలు ధరించడం

80. న్యాయస్థానంలో ప్రభుత్వంలో తరపున వాదనలు చేపట్టువారు
1) న్యాయవాదులందరు
2) పబ్లిక్ ప్రాసిక్యూటర్
3) పోలీసు
4) అందరూ